# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 21 జూలై 2023


## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**జమ్మలమడుగు, జులై 20, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు మండలం దేవగుడి సచివాలయం-1 వద్ద గురువారం జగనన్న సురక్ష కార్యమంలో ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పాదయాత్రలో చెప్పిన హామీలకన్నా ఎక్కువే చేశారని కొనియాడారు. జగనన్న సురక్ష ద్వారా పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకొని ఇబ్బంది ఉంటే వెంటనే పరిష్కారం చేయాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వం నుంచి ఎంత మేరకు లబ్ధి చేకూరిందని అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా ఆయనను గెలిపించి మరిన్ని సంక్షేమ పథకాలు పొంది ప్రజలు లబ్ధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, ఓబయ్య, వైస్ ఎంపీపీ కుళాయిరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు మురళీ, శివారెడ్డి, ఓబులేసు, అయ్యవారు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయం అధికారులు, వాలంటీర్లు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణంపై సమీక్ష

**దువ్వూరు, జులై 20, ప్రభాతవార్త:**



స్థానిక ఎంపీడీవో కార్యాలయ భవ నంలో గురువారం మండల పరిధిలో జరుగుతున్న గృహ నిర్మాణాలపై గ్రామల వీరగా సమీక్ష నిర్వహించారు. ఇందులో ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ మాట్లాడుతూ జగనన్న కాలనీలలో వేగవం తంగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. అలాగే కొన్ని గ్రామాల్లో ఇళ్లు లేని వారికి పక్కా గృహాలు కేటాయించారని వాటి నిర్మాణంపై కూడా సిబ్బంది చొరవ చూపాలన్నారు. ప్రతి వారం ఇళ్ల నిర్మాణంలో పురోగతి కనిపించాలన్నారు. కొన్ని గ్రామ సచివాలయ పరిధిలో రైతు భరోసా, వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్ భవనాలు కూడా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాకుమారి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

### పలు ప్రారంభోత్సవాలు చేసిన హోంశాఖామంత్రి తానేటి వనిత, మున్సిపల్ శాఖా మంత్రి అదిమూలపు సురేష్





**ప్రొద్దుటూరు, జూలై 20 ప్రభాతవార్త :**

ప్రొద్దుటూరు పట్టణంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర హెూంశాఖ మాత్యులు తానేటి వనిత జిల్లా మంత్రి మరియు మున్సిపల్ శాఖ మాత్యులు ఆది మూలపు సురేష్‌లు పలు అభివృద్ధి కార్యక్రమాలను గురువారం ప్రారంభించారు ఉదయం 10:45కు మైదుకూరు రోడ్డును నాలుగు కోట్ల అంజనా వ్యయంతో స్మార్ట్ స్ట్రీట్‌గా తయారు చేసేందుకు మంత్రులు భూమి పూజ చేశారు. అనంతరం 11:10లకు ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు150 కోట్లతో అమృత పథకంను ప్రారంభించారు దీంతో పట్టణ ప్రజలకు ప్రతిరోజు రెండు గంటల పాటు త్రాగునీటి సౌకర్యం ఏర్పడుతుంది. అనంతరం నాలుగు కోట్ల వ్యయంతో అత్యంత సుందరంగా గాంధీ పార్కును వారు ప్రారంభించారు అనంతరం తిరుగుతూ పిల్లల ఆట వస్తువులను చిన్న ఫంక్షన్లను చేసుకునేందుకు వీలుగా నిర్మించిన ఓపెన్ థియేటర్ ను పరిశీలించారు. గాంధీ పార్కులు ఎంతో సుందరంగా తీర్చిదిద్దిన మున్సిపల్ పాలకమండలి సభ్యులకు అధికారులకు అభినందనలు తెలిపారు అనంతరం కొర్రపాడు రోడ్డులోని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ అర్బన్ హెల్త్ సెంటర్ ను ప్రారంభించారు అనంతరం ప్రొద్దుటూరు పట్టణంలో గత కొంతకాలంగా ఎన్నో సేవా కార్యక్రమాలు స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేపడుతున్న సంగతి తెలిసిందే అందులో భాగంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజల ఆకలి తీర్చేందుకు పాటు చేసిన రాచమల్లు వారి రాజన్న భోజనం కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని ప్రజలు వైసిపిని మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రు లతో పాటు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైస్ చైర్మన్‌లు పాతకోట బంగారు ముని రెడ్డి సిఎస్ ఖాజా మొహ ద్దీన్ ఆప్కాబ్ చైర్పర్సన్ మల్లెల ఝాన్సీ జడ్పీ వైస్ చైర్మన్ జేష్ఠా ధి శారద పద్మశాలీయ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ జింకా విజ యలక్ష్మి వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి రాయలసీమ పోలీసు కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మదనపల్లెలో కేంద్ర హార్టికల్చర్ బృందం పర్యటన

### మార్కెట్‌యార్డులో టమోటా రైతులతో ముఖాముఖి

### టమోటా వ్యవసాయ సాగును పరిశీలించిన కేంద్రబృందం

**మదనపల్లె, జులై 20 ప్రభాతవార్త :**



టమోటా సాగును పరిశీలిస్తున్న కేంద్రబృందం

మదనపల్లెలో గురువారం కేంద్ర హార్టికల్చర్ బృందం పర్యటించింది. మద్యాహ్నం టమోటా మార్కెట్‌యార్డులోని హార్టికల్చర్ అధికారులు, రైతులతో కేంద్రం బృందం ముఖాముఖి చర్చలు జరిపారు. టమోటాకు ఇటీవల ధరలు పెరగడం, దిగుబడి, ధరలు పెరగడానికి గల కారణాలు తదితర అంశాల గురించి అధికారులను అడిగి తెలుసుకొన్నారు. సాధారణంగా మదనపల్లె రెవెన్యూడివిజన్‌లో టమోటాసాగు ఎంత విస్తీర్ణం చేస్తారు, ఏడాదిలో ఏ నెలలో అధికంగా సాగు అవుతుంది అన్న విషయాలు కూడా వారు తెలుసుకొన్నారు. ఉన్నఫలంగా టమోటాకు ధరలు రావడం గల కారణాలను అడిగారు. మార్కెట్‌యార్డులో టమోటాలను పరిశీలించిన అనంతరం రూరల్ మండలంలోని వేంపల్లిలో టమోటా సాగు పంటను పరిశీలించారు. ఎకరా టమోటా సాగు చేసేందుకు ఎంత ఖర్చు అవుతుంది. ఏఏ మందులు సాగుకు ఉపయోగిస్తారు. వ్యాధుల గురించి రైతులతో మాట్లాడి తెలుసుకొన్నారు. అనంతరం హార్టికల్చర్ అన్నమయ్యజిల్లా అధికారి పి.రవిచంద్రబాబు టమోటాసాగు, దిగుబడి, ధరల గురించి కేంద్ర బృందానికి వివరించారు. సాధారణంగా మే నెలలో ఎక్కువగా టమోటా దిగుబడి వస్తుందని అప్పట్లో ధరలు సాధారణంగా ఉన్నాయన్నారు. అయితే జులై నెలలో కర్నాటక రాష్ట్రంలో టమోటా సాగుకు వైరస్ రావడం, మహారాష్ట్ర, ఉత్తర రాష్ట్రాల్లో వర్షాల ప్రబావంతో టమోటా పంట పూర్తిగా దెబ్బతినడం వల్ల మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో సాగు చేసిన టమోటాకు డిమాండ్ వచ్చిందన్నారు. డిమాండ్ పెరగడం వల్లే ధరలు కూడా ఊహించని విధంగా పెరిగాయన్నారు. సాధారణంగా మార్కెట్‌యార్డుకు 750 నుంచి 1000మెట్రిక్ టన్నుల వరకు టమోటాలు వచ్చేవన్నారు. అలాంటిది 350నుంచి 500మెట్రిక్ టన్నుల లోపు టమోటాలు రావడం వల్ల ధరలు పెరిగాయన్నారు. అనంతరం కేంద్ర బృందం టమోటాకు సంధించిన వివరాలన్నీ సేకరించి కేంద్ర ప్రభుత్వానికి నివేధికలు ఇవ్వనున్నట్లు హార్టికల్చర్ అధికారులు తెలిపారు. ఈ పరిశీలనలో న్యూఢిల్లీకి చెందిన హార్టికల్చర్ డిప్యూటి కమీషనర్ బిజె.బ్రహ్మ, న్యూఢిల్లీకి చెందిన ఛీప్ కన్సలెటెంట్ మినిస్ట్రీఆఫ్ అగ్రికల్చర్, ఫార్మర్ వేల్ఫేర్ ఎస్కె కౌత్‌లతో పాటు జిల్లా ఉద్యానశాఖ అధికారి రవిచంద్రబాబు, మదనపల్లె ఉద్యాన అధికారి ఈశ్వర్‌ప్రసాద్‌రెడ్డి, పరిశోదన శాస్త్రవేత్తలు బాల, హుస్సేన్, మార్కెటింగ్‌శాఖ ఏడిఎం త్యాగరాజు, సెక్రటరీ అభిలాష్, రైతులు పాల్గొన్నారు.

### మిషన్ రాయలసీమ కరపత్రాన్ని విడుదల చేసిన

# తెదేపా జాతీయ నేత కిశోర్ కుమార్ రెడ్డి

**పీలేరు, జులై 20 ప్రభాతవార్తః**



మిషన్ రాయలసీమ కరపత్రాన్ని విడుదల చేసిన తెదేపా జాతీయ నేత

పీలేరు తెదేపా అధికారంలోకి వస్తే ఐదేళ్లలో రాయలసీమ ప్రాంతానికి ఒక ప్రణాళిక ప్రకారం రాయలసీమ అభివృద్ధిపై యువనేత నారా లోకేష్ ఇచ్చిన హామీల మిషన రాయలసీమ పేరుతో తెదేపా జాతీయ నేత నియోజకవర్గ భాద్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జాతీయనేత పాల్గొని మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో గత తెలుగుదేశం పార్టీ హయాంలో తెచ్చిన ఎన్నో ఎలక్ట్రానిక్ పరిశ్రమలు పనిచేస్తున్నాయని, ఉమ్మడి చిత్తూరు జిల్లాను ఎలక్ట్రానిక్ తయారీ హబ్‌గా , ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెదేపా హయాంలో కియా మరియు దాని అనుబంధ పరిశ్రమలు ఆప్రాంతానికి రప్పించడం జరిగింది. మరిన్ని ప్రఖ్యాత ఆటో మొబైల్స్ పరిశ్రమలును తెచ్చి యువతకు భరోసా కల్పిస్తూ ఉమ్మడి కడప జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారుల ను తీర్చిదిద్దే స్పోర్ట్స్ హబ్ స్పోర్ట్స్ యూనివర్శిటీగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఉమ్మడి కర్నూలు అభివృద్ధికోసం వ్యవసాయ పరికరాల తయారీ హబ్‌గా, బెంగుళూరు- హైదరాబాదు ఇండస్ట్రియల్ కారిడార్‌లో కర్నూలును కేంద్రబిందువుగా వ్యవసాయ పరిశోధనల కేంద్రంగా అభివద్ధి చేస్తామని అన్నారు. యువత ఉపాధి కోసం మరిన్ని అంతర్జాతీయ పరిశ్రమలు ఇక్కడికి తీసుకురావడానికి యువనేత నారా లోకేష్ కషిచేస్తున్నారని , జోనల్ ప్లానింగ్‌తో ఉపాధి కేంద్రాల అభివద్ధి, యువత వలసలకు చెక్‌పెట్టి, ఉపాధికి గమ్యంగా రాయలసీమను మారుస్తామని న్నారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుయువత అధ్యక్షులు నల్లారి రియాజ్, ఫైరోజ్, ఖాజా, స్పోర్ట్స్ మల్లి, శీన, వసంతల రాజా, క్రాంతి, యూనిస్, సురేష్, సలీమ్, బాలకష్ణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కదం తొక్కిన బలిజపల్లి గంగమ్మ జాతర..!

### - తెల్లవారుజాము నుండే పోటెత్తిన భక్తజనం.. లక్షల్లో హాజరు - పందారపు బండ్లతో నిండిపోయిన రాజంపేట

### - అడుగడుగునా అన్నదానాలు.. మజ్జిగ కేంద్రాలు.. చలివేంద్రాలు..

**(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)**





బలిజపల్లి జాతరలో కొలువుదీరిన గంగమ్మ తల్లి, బలిజపల్లి గంగమ్మ జాతరలో భక్తజన సందోహం

అన్నమయ్య జిల్లాలోనే అతి పెద్దజాతరగా పేరొందిన రాజంపేట పట్టణానికి సమీపంలోని బలిజపల్లి గ్రామంలో వెలిసిన గంగమ్మ జాతరకు గురువారం తెల్లవారుజాము నుండే భక్తులు కదం తొక్కారు. భక్తుల కోలాహలం బుధవారం అర్ధరాత్రి నుండే మొదలైంది. తెల్లవారుజాము నుండే వేల సంఖ్యలో భక్తులు తరలిరావడంతో పట్టణంలోని పాతబస్టాండు నుండి ఆర్‌యస్ రోడ్డులోఇన బలిజపల్లి క్రాస్ వరకు ఒకటిన్నర కిలోమీటర్ పొడవునా భక్తుల సందడి కనిపించింది. ఇక బలిజపల్లిలో గంగమ్మ తల్లి ప్రాంగణం చుట్టూ అర కిలోమీటర్ పొడవునా ఇసుకవేస్తే రాలనంత స్థాయిలో గురువారం ఉదయం నుండి భక్తులు కనిపించారు. దీంతో గంగమ్మ గుడి వరకు వచ్చి అమ్మవారిని దర్శించుకునేందుకు ఏర్పాటు చేసిన క్యూ లైన్ కూడా పూర్తిస్థాయిలో నిండిపోయి క్యూలైన్ బయట కూడా భక్తులు నిలబడి ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటూ క్యూలైన్ ను అనుసరించాల్సి వచ్చింది. దీంతో నూనెవారిపల్లి, నారపురెడ్డిపల్లి మీదుగా రెండు మార్గాల్లో భక్తులు బలిజపల్లికు రాక తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. జాతర సందర్భంగా పోలీస్‌శాఖ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యగా ఇద్దరు సిఐలు, 8 మంది ఎస్‌ఐలతో పాటు 80 మంది పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులతో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు మూడు చోట్ల పార్కింగ్ వసతి కల్పించింది. అయినప్పటికీ వాహనాల సంఖ్య ఊహించని రీతిలో అధికమై బలిజపల్లి నలుమూలలా అరకిలోమీటర్ అవలివైపు ఎటు చూసినా వాహనాలు నిలిచిపోయి కనిపించాయి. గంగమ్మ గుడి వద్ద భక్తులకు అసౌకర్యం కలుగకుండా మైక్‌ల ద్వారా నిరంతరం భక్తులను పోలీసులు అప్రమత్తం చేయడం జరిగింది. గంగమ్మకు మొక్కుబడులున్న వారు ఉదయం నుండి ఎద్దులతో, ట్రాక్టర్లతో పందారపు బండ్లను తీసుకొని మేళతాళాల మధ్య తరలివస్తుండడంతో ఆర్‌యస్ రోడ్డు కోలాహలంగా కనిపించింది. గురువారం సాయంత్రానికే లక్షకు పైగా భక్తులు గంగమ్మను దర్శించుకొని ఉంటారని అంచనా. శుక్రవారం తెల్లవారుజాము వరకు జాతర కొనసాగనుండడంతో అమ్మవారిని దర్శించుకునే భక్తులు సంఖ్య మరింత భారీగా పెరగనుంది. భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలైన్‌తో పాటు ఇతరత్రా తోసుకువస్తుండడంతో అదుపు చేసుందుకు నిర్వాహకులు, పోలీసులు ఇబ్బందులు పడ్డారు. జాతరను దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని పలు వ్యాపార సంస్థలు ఆర్‌యస్‌రోడ్డు పొడవునా అన్నదానాలు, చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలను భారీగా ఏర్పాటు చేశాయి. ఇక బలిజపల్లి గంగమ్మ గుడి సమీపంలో అత్యధిక సంఖ్యలో పలు స్వచ్ఛంధ సంస్థలు అన్నదాన కేంద్రాలు ఏర్పాటు చేసి వేల సంఖ్యలో భక్తులకు అన్నదానాలు నిర్వహించడం విశేషం. ఇక బలిజపల్లి గంగమ్మను కోరికలు తీర్చే తల్లిగా స్థానికులు భావిస్తుంటారు. అందుకే జాతరకు భక్తులు పోటెత్తుతుండడం జరుగుతుంది. రాజంపేట ప్రాంతం నుండే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాలతో పాటు గల్ఫ్ దేశాల నుండి కూడా జాతర సందర్భంగా భక్తులు తరలివచ్చి అమ్మవారికి మొక్కుబడుగు తీర్చుకున్నారు. అనేకమంది తమ ఇంట బంధువులకు, సన్నిహితులకు, జాతర సందర్భంగా భోజనాలు ఏర్పాటుచేశారు. ఇకపోతే వేల సంఖ్యలో మహిళా భక్తులు తరలివచ్చి అమ్మవారికి చీరలు, రవికలు సమర్పించుకోవడమే కాకుండా పొంగుబాళ్లు పొంగించుకున్నారు. ఆర్‌యస్‌రోడ్డులో బలిజపల్లి క్రాస్ నుండి గంగమ్మ గుడి వరకు వివిధ వ్యాపార సంస్థలు వివిధ రకాల దుకాణాలు ఏర్పాటు చేశారు. రంగరంగ వైభవంగా గంగమ్మ జాతర జరిగింది.

**- జాతరలో అన్నదానం**

బలిజపల్లి గంగమ్మ జాతరలో రికార్డు స్థాయిలో అన్నదానం జరిగింది. 20కి పైగా స్వచ్ఛంధ సేవా సంస్థలు, వ్యాపార సంస్థలు, రాజకీయ ప్రముఖులు, పట్టణ ప్రముఖులు జాతరకు వివిధ గ్రామాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్నదాన కేంద్రాలను భారీస్థాయిలో ఏర్పాటు చేశారు. అన్నదాన కేంద్రాల ద్వారా 20 నుండి 25వేల మందికి పైగా అన్నదానం జరిగి ఉంటుందని అంచనా. అంతకు మించి చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాల ద్వారా భక్తులకు సేవ జరిగి ఉంటుందని అంచనా.

# అసైన్‌మెంట్‌లో పేరు నమోదుకు భారీగా నగదు వసూళ్లు

### జగనన్న సురక్షలో తహసీల్దారుపై మండిపడ్డ ప్రజలు

### రెండు వర్గాలుగా మారి ఒకరిపై ఒకరు ఆరోపణలు

### అధికార పార్టీకి చెందిన నాయకుల తీరుపై పేదలు ఆగ్రహం

### పేదలకు చెందాల్సిన భూములు బినామీలకు కట్టబెడుతారా?

**బద్వేలు/అట్లూరు, జులై 20 ప్రభాతవార్త :**



అధికారులను నిలదీస్తున్న ప్రజలు.

అసైన్‌మెంట్ భూముల్లో డబ్బులు ఇచ్చిన వారి పేర్లు నమోదు చేయడం ఎంత వరకు సమంజసమని అట్లూరు తహసీల్దారును వైసీపీకి చెందిన ఓ వర్గం నాయకులు నిలదీశారు. గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం అట్లూరు మండలం ముత్తుకూరు గ్రామంలో రసాభాసగా సాగింది. అసైన్‌మెంట్ కమిటీ విషయంలో అధికారులు వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని అధికార పార్టీకి చెందిన నాయకులు రెండు వర్గాలుగా మారి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బహిష్కరించారు. అట్లూరు తహసీల్దారు ఒక వర్గానికి కొమ్ముకాస్తూ బీసీలకు అన్యాయం చేస్తున్నారని, ఇలా అయితే సహించేది లేదని, అర్హులైన వారికే అసైన్‌మెంట్ జాబితాలో పేరు నమోదు చేయాలి తప్ప ముడుపులు ముట్టచెప్పిన వారి పేర్లు నమోదు చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. లక్షల రూపాయలు అసైన్‌మెంట్ కమిటీ పేరుతో వసూలు చేశారని ఆరోపించారు. ఇరు వర్గాల మధ్య తోపులాట జరగడమేగాక అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల సమక్షంలో ఆరోపణలు జరగడం పట్ల అక్కడకు వచ్చిన పేద ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీకి చెందిన వారి పేర్లే అసైన్‌మెంట్ కమిటీలో పొందుపరచడం ఎంత వరకు సమంజసం అని, పేదవారికి దక్కనివ్వరా అంటూ కొంత మంది ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో పేదల సమస్యలను పరిష్కరించుకునేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమం రసాబాసగా మారడం పట్ల అధికార పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకుల తీరుకు నిం సనగా అధికారులు వ్యవహరిస్తున్న విధానాన్ని ఎండగడుతూ అసైన్‌మెంట్ భూములు పేదలకు పంపిణీ చేయాలి తప్ప డబ్బులు ముట్టచెప్పిన వారికి పంపిణీ చేస్తే సహించేది లేదని పేర్కొన్నారు. 75 ఎకరాలు ఒక వర్గానికి కట్టబెట్టే యత్నం: అసైన్‌మెంట్ జాబితాలో 75 ఎకరాలు 115 మంది పేర్లను ఒక వర్గానికి చెందిన వారికే కట్టబెట్టే యత్నం జరిగిందని ఎస్సీ, బీసి, బలహీన వర్గాలకు దక్కనివ్వకుండా చేస్తున్నారని బీసి నాయకులు మండిపడ్డారు. గ్రామసభ నిర్వహించకుండా అసైన్‌మెంట్ కమిటీ ఎలా నిర్వహిస్తారంటూ అట్లూరు మండల తహసీల్దారును గ్రామస్తులు నిలదీశారు. అధికార పార్టీ నాయకులు, అధికారులు ఒక వర్గానికే కట్టబెట్టే ప్రయత్నం జరిగిందని, జాబితా కూడా సిద్ధం చేశారని, దీని వలన అధికారులు లక్షల రూపాయలు వసూలు చేశారని ఆరోపించారు. దీంతో రసాబాసగా సాగడంతో స్థానిక మం డల నాయకులు సమావేశం నుండి వెనుదిరిగి వెళ్ళిపో యారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తులకు సం బంధించిన ఎటువంటి ధృవీకరణ పత్రాలు పంపిణీ చేయక పోగా ఈ కార్యక్రమాన్ని ప్రజలు బహిష్కరించడం జరిగింది.

## రెండు రోజుల్లో అమ్మఒడి సొమ్ము జమకాకపోతే సీఎంపై చెక్‌బౌన్స్ కేసు పెడతాం

### - తెదేపా పులివెందుల ఇన్‌ఛార్జి బీటెక్ రవి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

**పులివెందుల, జులై 20, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి పథకం కింద విడుదల చేసిన సొమ్ము ఇంకా 50శాతం పైగా లబ్ధిదాఉల ఖాతాల్లో జమ కాలేదని, అమ్మఒడి సొమ్ము రెండు రోజుల్లోగా లబ్ధిదారుల ఖాతాలో జమ కాకపోతే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై చెక్ బౌన్స్ కేసును నమోదు చేస్తామని పులివెందుల నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె, వేముల, చక్రాయపేట, మండలాల కార్యకర్తలకు ఇస్తున్న శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండు వారాల కిందట రూ.1179కోట్లు అమ్మఒడికి నిధులు విడుదల చేశారని కానీ ఇప్పటికీ లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ కాలేదన్నారు. దాదాపు 50శాతం వకు లబ్ధిదారుల ఖాతాల్లో సొమ్ము జమ కాలేదని, ఇక రెండు రోజుల్లోగా జమ చేయాలని, లేకపోతే లబ్ధిదారుల తరపున ప్రతిపక్ష హోదాలో చెక్‌బౌన్స్ కేసును ముఖ్యమంత్రిపై నమోదు చేస్తామన్నారు. అలాగే రైతులకు పంటల బీమా సొమ్ము జవ చేయడంలో కూడా చాలామంది రైతులకు దాదాపు సగం మందికి జమ కాలేదని, ఈ రెండింటిపైన చెక్‌బౌన్సు కేసు పెడతామన్నారు. రెండురోజుల్లోగా లబ్ధిదారుల ఖాతాల్లో సొమ్ము జమ కావాలని, లేనిపక్షంలో ఖచ్చితంగా కేసు నమోదు చేస్తామన్నారు.

# ఎన్నికల విధులకు వాలెంటీర్లు దూరం

### రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్

**కడప, జులై 20 ప్రభాతవార్త :**



జిల్లాలో ఎన్నికల నిర్వహణ విధులకు సంబంధించి.. సచివాలయ వలంటీర్లకు ఎలాంటి బాధ్యతలు అప్పగించడం జరగదని.. కలెక్టర్ వి.విజయ్ రామరాజు తేల్చి చెప్పారు. గురువారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో.. ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్.ఎస్.ఆర్) - 2024 అమలుపై.. అన్ని పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్.ఎస్.ఆర్) - 2024 ప్రకారం.. 01-01- 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడిని ఓటరు జాబితాలో చేర్చుటకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అందుకోసం అన్ని పోలింగ్ స్టేషన్లలో రేషనలైజేషన్ ప్రక్రియను ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికీ ఇంకా ఓటరు లిస్టులో పేర్లు నమోదు చేసుకోని అర్హులయిన వారంతా ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎలక్టార్ వెరిఫికేషన్ ప్రోగ్రాం (ఇవిపి), ఓటరు జాబితా స్వచ్ఛీకరణ. ప్రక్రియలను వేగవంతంగా చేపట్టాలన్నారు. వారం రోజుల పాటు బి.ఎల్.ఓ.లు, బి.ఎల్.ఏ. (బూత్ లెవెల్ ఏజెంట్స్)లు ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు, డెలిషన్ ప్రక్రియలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఓటర్లు తమ పేర్లలో, కుటుంబ సభ్యుల పేర్లలో, వయస్సులో, చిరునామాలో తేడాలు ఉంటే సరి చేసుకోవాలన్నారు. ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు ప్రజలను చైతన్యపరచడంలో ముఖ్య పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓటరు నమోదు, ఓటరు డెలిషన్ వంటి.. అవకాశాన్ని జిల్లాలోని ఓటర్లు ఈ అక్టోబర్ 16వ తేదీ వరకు వినియోగించుకోవాలన్నారు. అక్టోబర్ 17న నమోదిత దరఖాస్తుల జాబితా (డ్రాఫ్ట్ నోటిఫికేషన్) విడుదల చేస్తారని, అదే రోజు నుండీ క్లెయిమ్స్ స్వీకరణ, అబ్జక్షన్స్ విచారించి.. 05.01.2024 తుది ఓటరు జాబితాను విడుదల చేయడం జరుగుతుందన్నారు. అందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఎన్నికల విధుల్లో సచివాలయ వాలంటీర్లకు ఎలాంటి బాధ్యతలు అప్పగించడం లేదని, ఎక్కడైనా బూత్ లెవెల్ లో వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొన్నారని తన దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో గంగాధర గౌడ్, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ జ్ఞానేంద్ర ప్రసాద్, జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నగరవనం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్**

వార్త IVవ పేజీలో

## పోలి భూముల అక్రమాలపై క్రిమినల్ కేసులకు కలెక్టర్ ఆదేశం

III లో

## వైవీయూ డాక్టర్ వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్షా ఫలితాలు విడుదల

వైవీయూ జులై 20, ప్రభాతవార్త



యోగి వేమన విశ్వవిద్యాలయం డా. వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ రెండు మూడు సంవత్సరాల సెమిస్టర్ల ఫలితాలను ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ విడుదల చేశారు. విశ్వవిద్యాలయంలోని తన ఛాంబర్ లో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి, వై వి యు పి జి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి, వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు సి నాగరాజు, డీన్ కె.వి. రమణయ్య లతో కలిసి ఫలితాల వివరాలను ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ వెల్లడించారు. బీటెక్ (డిప్లమో) మూడో సంవత్సరం ఆరో సెమిస్టర్ సివిల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, మెటలర్జీ అండ్ మెటీరియల్ టెక్నాలజీ లో 90..7 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని వివరించారు. బీటెక్ (డిప్లమో) రెండో సంవత్సరం నాలుగో సెమిస్టర్ ఫలితాల్లో 81.13 శాతం మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. అలానే బీటెక్ సెకండ్ ఇయర్ నాలుగో సెమిస్టర్ ఫలితాల్లో 58.09 శాతం మంది, బీటెక్ థర్డ్ ఇయర్ ఆరో సెమిస్టర్ ఫలితాల్లో 85.19 శాతం మంది ఉత్తీర్ణులయ్యారని వెల్లడించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విభాగాల విద్యార్థులను అభినందించారు. విశ్వవిద్యాలయ ఫైన్ ఆర్ట్స్ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఫలితాలను సకాలంలో విడుదల చేసిన పరీక్షల విభాగాన్ని ప్రశంసించారు. ఫలితాలు కళాశాలలో అందుబాటులో ఉంటాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వై వి యు పరీక్షల నియంత్రణ విభాగం సహాయ అధికారులు డా ఆదినారాయణ రెడ్డి డా. సుమిత్ర సిబ్బంది పాల్గొన్నారు.

## వరుసగా 5వసారి నేతన్న నేస్తం

### వైసిపి జిల్లా బిసి సెల్ అధ్యక్షులు మోడం నాగభూషణం

వీరబల్లి జులై 20, ప్రభాతవార్త



చేనేత కార్మికుల భదలు చూసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారికి అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో మగ్గం ఉండి పెట్టుబడికి డబ్బులు లేని దరిద్రారేఖకు దిగువన ఉన్న నేతన్నల పెట్టుబడి సాయం కింద ఏటా వారి ఖాతాల్లో 24వేలు జమ చేసే కార్యక్రమం, వరుసగా 5వ సారి నేతన్నల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని అన్నమయ్య జిల్లా వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు మోడం నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు.

## బూతు లెవెల్ ఏజెంట్లు (బీఎల్‌ఓ)కు పుత్తా నరసింహారెడ్డి సూచనలు

కమలాపురం, జులై 20, ప్రభాతవార్త:

కమలాపురం టీడీపీ కార్యాలయంలో గురువారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, టీడీపీ కమలాపురం ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి బూతు లెవెల్ ఏజెంట్ల (బీఎల్‌వో)తో సమీక్షించి వారికి సూచనలు చేశారు. ఓట్లు ఎలా పరిశీలించాలని ఫారం 6, 7, 8, నూతన ఓటరు నమోదు, ఓటరు చనిపోతే ఓట్ల తొలగింపు, బూతులు ఎంత పరిధిలో ఏమేరకు ఉండాలి తదితర విషయాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, క్లస్టర్ ఆరు మండలాల కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

## శాకాంబరీ అలంకారంలో రాజరాజేశ్వరీ దేవి

ప్రొద్దుటూరు అర్బన్, జులై 20, ప్రభాతవార్త

పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యే శ్వర స్వామి దేవాలయంలో ఆలయ మూలవిరాట్టైన రాజరాజేశ్వరీ దేవి అమ్మవారికి గురువారం శాకంబరీ దేవి అలంకరణ నిర్వహించారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి శాకంబరీ దేవి అలంకరణ నిర్వహించి, మహా నివేదనం, అర్చన, మంగళ హారతి నిర్వహించి పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## జగనన్న ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

రామసముద్రం జులై 20, ప్రభాతవార్త



రామసముద్రం మండల కేంద్రం లో జగనన్న సురక్ష కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమణారెడ్డి మహిళలకు జగ నన్న ప్రభుత్వం అన్ని విధాల ఆర్థికంగా అనేక సంక్షేమ పథకాలను నేరుగా బటన్ నొక్కి తల్లులు ఖాతాల్లోకి మహిళలు ఖాతాల్లోకి జమ చేస్తు న్నారని తెలిపారు. కనుక ప్రతిపక్షాలు చెప్పే తప్పుడు మాటలను నమ్మి మోస పోవద్దు అని తెలిపారు. ఇచ్చిన హామీలను నెర వేర్చకుండా మరలా మీకు అవ్విస్తా ఇవిస్తానని కల్లిబిల్లి మాటలు చెబు తున్న వారిని ఎట్టి పరిస్థితుల నమ్మొద్దని మరోసారి మీరు జగనన్న ఆశీర్వదించి జగనన్న చేసిన సహా యాన్ని గుర్తు చేసుకోవాలని తెలిపారు.

## ఇంటర్ విద్యను పటిష్టం చేయాలి

కడప ఎడ్యుకేషన్, జులై 20, ప్రభాతవార్త:




రాష్ట్రంలో ఉన్న జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించి ఇంటర్ విద్యను పటిష్టం చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో ఆర్ఐఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనం తరం ఆర్ఐవో రమణరాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కడప విభాగ్ కన్వీనర్ కోడూరు మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. మరీ ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కనీసం విద్యార్థులు చదువు కోవడానికి పుస్తకాలు ఇంకా ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. చైతన్య, నారాయణ విద్యా సంస్థలు, ఐఐటీ, జేఈఈ మెయిన్స్, నీట్, ఎంసెట్ లాంటి బ్రాండ్ల పేరుతో విద్యా వ్యాపారాన్ని సృష్టిస్తున్న వాటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2వేల ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యకు నిలయంగా ఉండాల్సిన విద్యా కేంద్రాలు ఈ రోజు పుస్తకాలు అమ్ముతూ వేలకు వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ వ్యాపార కేంద్రాలు మారాయని వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని రాష్ట్ర ప్రబుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హరి, వంశీ, రాజు, అశోక్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం



సంఘటన స్థలంలో పోలీసులు

నందలూరు, జులై 20 ప్రభాతవార్త

నందలూరు మండలం చెయ్యేరు బ్రిడ్జిపై గురువారం సాయంత్రం ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఇరువురికి స్వల్పగాయాలయ్యాయి. తక్షణమే స్పందించి నందలూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడినవారిని హుటాహుటిన 108 వాహనంలో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ శంకర్‌నాయక్ తెలిపారు. బ్రిడ్జిపై ఉన్న ట్రాఫిక్‌ను పునరుద్దరించారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సిఎం కావాలి

### మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

రాయచోటి, జూలై 20

ప్రభాతవార్త :



రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణం మంగళ కాలనిలో రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ, రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాలలో రమేష్ కుమార్ రెడ్డి తెలుగు దేశం పార్టీ శ్రేణులతో నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దోచు కునే వైసిపి పార్టీని వచ్చే ఎన్నికల్లో సాగనంపాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష, పట్టణ అధ్యక్షులు బోనమాల ఖాదర్ వలి,రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, మాజీ కౌన్సిలర్ మహబూబ్ భాష ,చంగా ఈశ్వరయ్య, రాజంపేట యస్‌టి సెల్ ప్రధాన కార్యదర్శి అమావాస్య రెడ్డెయ్య, గంగాధర్ శెట్టి, ఈశ్వరయ్య ,డీసీసీ బ్యాంకు సుధాకర్ శెట్టి ,మస్తాన్ కాలంగి సురేంద్ర,శివ రామ్, సాయి ,శ్రీనివాసులు, ,మహబూబ్ అలీ ,హాజీ, మహ్మద్ ఫజిల్, నసురుద్దీన్,అబ్జాల్, ఫైరోజ్,జావిద్, మన్సూర్, ప్రభాకర్, సుబ్బయ్య, శివారెడ్డి, తుమ్మల ఓబులేష్ , చిన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన నాగార్జునరెడ్డి

పోరుమామిళ్ళ రూరల్, జులై 20ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ మండలం టేకూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా ప్రభుత్వ సలహాదారుడు పి. నాగార్జునరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సిబ్బంది, డాక్టర్లు, రోగులకు మాట్లాడి అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## సర్వే ఖచ్చితంగా నిర్వహించాలి

కేవి.పల్లె,జూలై 20 ప్రభాతవార్తః



ఓటర్ల జాబితా సర్వేను ఖచ్చితంగా నిర్వహించాలని తహశీల్దారు నరసింహులు అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో గురువారం ఓటర్ల నమోదు సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చని పోయిన, ఊరు వదిలి వెళ్లిన వారి పేర్లను తొలగించాలన్నారు. అర్హులైన కొత్త ఓటర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో డిటి. ఫజరుల్లా, ఏఎస్ఓ హరి పాల్గొన్నారు.

## ఎమ్మార్పియస్ జాతీయ అధ్యక్షులు నాగరాజ మాదిగ పర్యటన విజయవంతం చేయండి

కేవి.పల్లె, జూలై 20 ప్రభాతవార్తః



నియోజకవర్గంలోని కేవి.పల్లె ఎంపీడీఓ కార్యాలయం వద్ద మండల కన్వీనర్ ఆనంద్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంఎస్‌పీ పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి సుధాకర్‌బాబు ఎమ్మార్పీయస్ జిల్లా కోకన్వీనర్ ప్రేమ్‌కుమార్ మాదిగ, మాట్లాడుతూ రాష్ట్ర పర్యటనలో భాగంగా శనివారం ఎమ్మార్పీయస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ పర్యటనను పీలేరు నియోజకవర్గ ప్రజలు మండలాలలోని ఎమ్మార్పీయస్, ఎంఎస్‌పీ నాయకులు కార్యకర్తలు తరలి వచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ముల్లంగి చంద్రయ్య, శేషాద్రి, రామచంద్రయ్య, తిమ్మయ్య, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## 5లీటర్ల సారా స్వాధీనం- ఒకరు అరెస్టు

పీలేరు, జూలై 20 ప్రభాతవార్తః



పీలేరు నుంచి తిరుపతికివెళ్లు మార్గంలో రామానాయక్ తాండా క్రాస్ వద్ద గురువారం దాడులు నిర్వహించగా గూడరేవు పల్లెకు చెందిన రమణనాయక్ వద్ద 5 లీటర్ల నాటుసారా కలిగి ఉండగా అతనిని అరెస్టుచేసి రిమాండుకు తరలించి నట్లు ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్ తెలిపారు. దాడులలో ఎస్సై లక్ష్మీ నరసయ్య, సిబ్బంది యోగానంద, లోకేష్, సుధాకర్, బాలకష్ణ పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ వద్దాశ్రమంలో జన్మదిన వేడుకలు

పీలేరు, జూలై 20 ప్రభాతవార్తః



మండలంలోని దొడ్డిపల్లె పంచాయతీలోని శ్రీలక్ష్మీ వద్దాశ్రమంలో గురువారం ఉదయం జరిగిన యానాది సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాసులు 53వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కేకు కట్‌చేసి వద్దులకు పంచిపెట్టారు. పులి శ్రీనివాసులు శ్రీలక్ష్మీ వద్దాశ్రమానికి నిత్యావసర సరుకులు ఉచితంగా పంపిణీ చేశారు. లక్ష్మీ వద్దాశ్రమానికి తన వంతు కషి చేస్తానని హామీ ఇచ్చారు. పై కార్యక్రమంలో వై.వి.పాలెం మాజీ ఎంపీపీ ఓబులేశు, కొండయ్య, యువ యానాది నాయకుడు తిరుపతి లోకేష్, సుబ్బు, జనార్ధనరెడ్డి, ప్రసాద్, ఇస్మాయిల్ ఆశ్రమ నిర్వాహకులు విజయ కుమారి, గిరిజన యానాది నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఈబీ స్టేషన్‌లో వాహనాల వేలం

పీలేరు, జూలై 20 ప్రభాతవార్తః



స్థానిక ఎస్ఈబీ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను వేలం వేయదలచినామని ఎస్ఈబీ సీఐ గురు ప్రసాద్ తెలిపారు. ఆసక్తి కలిగిన వారు పీలేరు ఎస్ఈబీ స్టేషన్‌లో సంప్రదించ గలరని సీఐ తెలిపారు.

## యువగళం పాదయాత్ర ప్రజల్లో నమ్మకం పెంచింది

### – తెదేపా అధికార ప్రతినిది ఆమూరి బాలదాసు

కడప వైద్యవిభాగం, జులై 20, ప్రభాతవార్త:



నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రజల్లో ప్రజాధరణ పెరగడం లోకేష్ రాజకీయ సామర్థ్యానికి ప్రజల్లో నమ్మకాన్ని పెంచిందని తెదేపా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు అన్నారు. గురువారం తెదేపా జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డిని రాజశేఖర్‌రెడ్డి కుమారుడిగా సీఎం చేశారని జగన్‌రెడ్డి సీఎం స్థాయిని దిగజార్చు కుంటూ అధికారం ఉందన్నారు. జగన్‌కు ఓట్లు వేసి తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారన్నారు. చంద్రబాబు నాయు డు ఆలస్యం చేయకుండా ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ప్రకటిం చాలని తెలిపారు. పలువురు సీఎంలుగా ప్రజలకు మంచి సేవలు అందించారని జగన్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పరిపాలన చేతకాని సైకో సీఎంగా అత్యంత అవినీతి ధన ఆకర్షణ గల ముఖ్యమంత్రిగా ప్రజల్లో మిగిలిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ ఇన్‌ఛార్జి దేరంగుల శివ, తెలుగు యువత నగర అధ్యక్షుడు మేకల వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాలను సక్రమంగా అమలు చేయాలి

### – దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు

కడప వైద్యవిభాగం, జులై 20, ప్రభాతవార్త:



ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాలను సక్రమంగా అమలు చేయాలని దళిత బహుజన శ్రామిక ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు అన్నారు. స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్ లో గురువారం జిల్లా సెక్రటరీ ఏసోబు అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన చిట్టిబాబు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ చట్టాలను అమలు చేసే యంత్రాంగంపై పౌర పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసి చట్టంలోని నియమ నిబంధనలను సక్రమంగా అమలు చేసేందుకు అధికారులపై చర్యలు తీసుకొనేందుకు అడ్వొకసి చేసేందుకు కమిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏపీలో రోజు రోజుకు ఎస్సీ ఎస్టీలపై అత్యా చారాలు తీవ్రత పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు వారిపై ఆధారపడిన వారఉ మరియు సాక్షుల రక్షణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని వారిని ఎటువంటి ఒత్తిడికి, బెదిరింపులకు, హింసకు ప్రలోభాలకు గురి కాకుండా ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంఘం నాయకులు అడ్వకేట్ వసంతకుమార్, ఐవీ రమణ, ఎం.రమణ, నాగభూషణం, బి.కేశవ, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు రక్షణ కల్పించడంలో బీజేపీ విఫలం

కడప వైద్యవిభాగం, జులై 20, ప్రభాతవార్త:



దేశ ప్రజలకు రక్షణ కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు విష్ణుప్రీతంరెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు లావణ్య ఆరోపించారు. గురువారం స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. మణిపూర్లో జరుగుతున్న విధ్వంసకాడపై ప్రధాని మోదీ కనీసం స్పందించడం లేదని విమర్శించారు. పైగా అక్కడ ఏం జరుగు తుందో తెలియకూడదని ఇంటర్‌నెట్ కనెక్షన్లు కూడా కట్ చేయడం చాలా బాధాకరమన్నారు. ముగ్గురు మహిళలను నగ్నంగా ఊరేగింపు చేసి తరువాత వారి మీద అత్యాచారం చేసి విధ్వంసం చేస్తుంటే మీరే చేస్తున్నారని ప్రశ్నించారు. మోదీ, అమిత్‌సాల కుటుంబాలకో, లేక బీజేపీ మంత్రుల కుటుంబాలకో ఇలా జరిగితే మీరు స్పందించకుండా ఉంటారా అని ప్రశ్నించారు. దేశ మహిళలకు రక్షణ ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు మామిళ్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీలో పాల్గొన్న బుర్రి రెడ్డయ్య యాదవ్

కడప వైద్యవిభాగం, జులై 20, ప్రభాతవార్త:



భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రలో భాగంగా కడప నియోజకవర్గం ఇన్‌ఛార్జి అమీర్‌బాబు ఆధ్వర్యంలో గురువారం ఉత్సాహంగా స్కూటర్ ర్యాలీ చేపట్టారు. తెదేపా బీసీ సెల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బుర్రి రెడ్డయ్య యాదవ్, తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోయిలకుంట్ల శ్రీనివాసులు అలియాస్ నభీకోట శ్రీనివాసులు తదితర టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## పచ్చని పల్లెల్లో టిడిపి నాయకుల కుట్రలు సాగవు

రాజుపాళెం,జూలై 20,ప్రభాతవార్త.



పచ్చగావున్నపల్లెలలో చిచ్చుపెట్టి పబ్బంగడుపుకోవాలని చూస్తున్న తెలుగు దేశం నాయకుల కుట్రలు,ఆటలు సాగవని వైసిపి యువనాయకులు ముడియం గౌతంరెడ్డి మండల కన్వీనర్ వెలవలి రాజశేఖరరెడ్డి విలేఖర్ల సమావేశంలో అన్నారు.మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలో గురువారం నిర్వహించిన విలేఖర్ల సమావేవంలో వైసిపి నాయకులు మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన టిడిపి చైతన్య బస్సుయాత్ర టంగుటూరు గ్రామం చేరుకొని నిర్వహించిన సమా వేశంలో టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడిన మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. ప్రజలు గౌరవించే విధంగా వాస్తవాలకు దగ్గరగా నిజాయితీగా ఉంటూ ప్రజలకు నమ్మకం కల్గించాలి కానీ కుళ్ళు కుతంత్రాలు మాను కోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో జడ్‌పిటి సభ్యురాలు అంజనీకుమారి, సర్పంచ్ చినబాబు, ఆలయ కమిటి చేర్మెన్ గోనా వెంకటసుబ్బారెడ్డి, బాస్కరరెడ్డి పాల్గొన్నారు.

## దివ్యాంగుల వివరాల నమోదుకు ప్రశస్త యాప్

వేంపల్లె, జులై 20, ప్రభాతవార్త



ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించి, వారి సమగ్ర వివరాలను నమోదు చేసేందుకు ఏపీ ప్రభుత్వం సమగ్రశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నేషనల కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ రూపొందించిన ప్రశస్త యాప్‌లో ఉపాధ్యాయులందరు వివరాలు నమోదు చేయాలని ఐఈ కోఆర్డినేటరు కేశవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లె మండలంలోని పాఠశాలల్లో 130మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించడం జరిగిందని, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ప్రత్యేక అవసరాలు గల పిల్లల వివరాలు అందులో పొందుపరచాలని తెలిపారు. ఈనెల 28వ తేదీ వరకు సర్వే జరుగుతుందని, ప్రతి ఉపాధ్యాయులు యాప్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. జడ్పీ ఉర్దూ హైస్కూల్, బాలికల హైస్కూల్, ఎస్ఆర్ నగర్, ఎస్టేట్ కాలనీ, కుమ్మరాంపల్లె ఎంపీపీఎస్ పాఠశాలల్లో సర్వే చేశారు. కార్యక్రమంలో ఐఈఆర్టీ యశోద, సుజాత, సీఆర్పీ సూర్యకుమారి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## 22న జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

పోరుమామిళ్ళ, జూలై 20 ప్రభాతవార్త :

మాజీ సైనిక సంఘం వారి ఆధ్వర్యంలో బ్రాండ్ జిఎంఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీ రక్షా సెక్యూరిటీస్ సర్వీస్‌లో సెక్యూరిటీ గార్డులుగా ఈ నెల 22వ తేదీన పోరుమామిళ్ళ అమర్ జవాన్ వెల్ఫేర్ అసోషియేషన్ కార్యాలయం నందు మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు, దానిని ప్రతి ఒక్క నిరుద్యోగ యువత ఉపయోగించు కోవాలని ఆ సంస్థ అధ్యక్షులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హైదరాబాదు, బెంగుళూరులలో జాబ్ మేళాలో ఎంపికైన వారికి ఉద్యోగాలు కల్పించబడునని, అభ్యర్థి వయసు 19 నుండి 30 సంవత్సరాలు కలిగి 10వ తరగతి ఉతీర్ణులై ఉండాలని, ఎత్తు 166 సెంటి మీటర్లు పైగా ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు 8328619287, 9573043507 నెంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్‌తో గొర్రె మృతి



పోరుమామిళ్ళ, జూలై 20 ప్రభాతవార్త :

మండలంలోని వెంకటాపురం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గొర్రె మృతిచెందింది. ఆ గ్రామానికి చెందిన పెద్ద ఓబులేసు ప్రధాన రహదారి వెంట గొర్రెలను ఇంటికి తోలుతొని వెళుతుండగా ప్రధాన రహదారికి ప్రక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్‌కు షార్ట్ సర్క్యూట్‌తో జరిగి ఒక గొర్రె అక్కడికక్కడే మృతి చెందింది. పక్కనే ఉన్న గ్రామస్తులు గమనించి మిగతా గొర్రెలు చనిపోకుండా వెంటనే వాటిని పక్కకు తోలడంతో పెను ప్రమాదం తప్పింది.

## సంక్షేమ పథకాల ఆరాధ్యుడు ముఖ్యమంత్రి జగన్

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, జులై 20 ప్రభాతవార్త



రాష్ట్రంలో సంక్షేమాల ఆరాధ్యవీరుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం పట్టణంలోని అంకమ్మ నగర్‌ల జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమాలను అమలు చేయడంలోను నిరుపేదల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కొనియాడబడుతున్నారని అన్నారు. ఏ మారుమూల ప్రాంతా నికి వెళ్లినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ప్రజలు ఆరాధిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా జగనన్న సురక్ష అనే కార్యక్రమం ద్వారా ప్రజలు ఎంతో లబ్ది పొందుతున్నారని అన్నారు. పథకాలు అందనివారికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అదేకోవలో రాష్ట్రమంతా కోట్లాది రూపాయలు పథకాల ద్వారా లబ్ది పొందుతున్నారని అన్నారు. రాష్ట్ర చరిత్రలో జగనన్న సురక్షకు ఎంతో గొప్ప పేరు వస్తున్నదని అన్నారు. పలు అభివృద్ధి పథకాల పట్ల రాష్ట్ర ప్రజల్లో చైతన్యం వచ్చిందని, తోకపార్టీల పని అయి పోయినట్లేనని అన్నారు. ప్రతి ఇంటికి ఏదోక పథకం ద్వారా లక్షాధికారులు అవుతున్నారని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సుధాకర్ రాజు, రమేష్, నాగేంద్ర, రమణారెడ్డి, క్రిష్ణారెడ్డి, రాజారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మైనార్టీ నాయకులు వైఎస్ కరిముల్లా, రవూఫ్, వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎన్నికల మార్పులు చేర్పులపై అవగాహన

రైల్వేకోడూరు రూరల్, జులై 20 ప్రభాతవార్త



త్వరలో జరగబోయే ఎన్నికల నియమ నిబంధనలను సంబంధిత రాజకీయ నాయకులు ఓటర్ల మార్పులు చేర్పులపై అవగాహన కలిగి ఉండాలని రైల్వే కోడూరు తహశిల్దారు రామ్మోహన్ తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలను దృష్టిలో ఉంచుకుని తప్పక ఎన్నికల అధికారుల ఆదేశాలను పాటించాలని అన్నారు. కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన తహశిల్దారులు, ఆర్ఐలు, వైసిపి నాయకులు పంజం సుకుమార్‌రెడ్డి, గోశాల దేవి, నాగేంద్ర, జయచంద్ర, జ్యోతి చిన్నయ్య పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు

రైల్వేకోడూరు రూరల్, జులై 20 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని జ్యోతి లెప్రసి కాలని సమీపంలో గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో మైసూరువారిపల్లెకు చెందిన కారుమంచి జితేంద్ర(23) అనే యువకుడు ప్రమాదం జరిగిన చోటనే మృతిచెందాడు. ద్విచక్ర వాహనం నడుపుతూ శెట్టిగుం టకు చెందిన మరొక యువకుడు ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తిరుపతిలోని అమర్ ఆసుపత్రికి తరలించినట్లు సంబంధిత గ్రామస్థులు తెలిపారు.

## పాఠ్య పుస్తకాలు అడిగితే అక్రమ అరెస్టులా

బ్రహ్మంగారి మఠం, జూలై 20 ప్రభాతవార్త



ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని అడిగితే అక్రమ అరెస్టులు చేస్తారా అని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎద్దు రాహుల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ ఇంటర్ బోర్డు వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళన చేపడితే అక్రమ అరెస్టులు చేస్తున్నారే తప్ప కళాశాల ప్రారంభించి రెండు నెలలు కావస్తున్నా ఇంత వరకూ పాఠ్య పుస్తకాలు ఇవ్వకపోవడం దారుణమని, అందులో భాగంగానే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇంటర్ బోర్డు వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగింది. రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ నాయకులకు ఎక్కడికక్కడ నోటీసులు ఇవ్వడం సరి కాదని, పేద విద్యార్థులు పాఠ్య పుస్తకాలు జగన్ ప్రభుత్వం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పాఠ్య పుస్తకాలు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. తమను ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా ఉద్యమాన్ని ఆపలేరని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు రాజశేఖర్, నాయకులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిపై కత్తితో కుమారుడు దాడి

పోరుమామిళ్ళ రూరల్, జులై 20ప్రభాతవార్త:

పట్టణంలోని కోటవీధికి చెందిన నంద్యాల రామయ్యపై ఆయన కుమారుడు లక్ష్మీ నరసయ్య కత్తితో దాడి చేశాడు. ఆస్తి కోసం తండ్రి పైన కత్తితో కడుపుపై పొడిచి పారిపోయాడు. గాయపడ్డ రామయ్యను బంధువులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఆయన కుమారుడు లక్ష్మీ నరసయ్యపై పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. మండలంలోని మార్కాపురం జంక్షన్ దగ్గర బస్సు కోసం వేచి ఉండగా ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తన సిబ్బందితో వెళ్లి అరెస్ట్ చేశారు. వెంటనే బద్వేల్ కోర్టులో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించారని ఎస్ఐ తెలిపారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు హైయర్ పింఛను అమలు



పులివెందుల, జూలై 20,

ప్రభాతవార్త ః

ఆర్టీసీ ఉద్యోగులకు హైయర్ పింఛను అమలు పరిచినందుకు ఉద్యోగులు కృత జ్ఞతలు తెలిపారు. గురువారం పులివెందుల ఆర్టీసీ డిపో ఆవరణలో డీఎం, సూపర్‌వైజర్లు, కార్మికులు అందరు కలిసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE
HON'BLE I ADDITIONAL
DISTRICT AND SESSION JUDGE,
YADADRI-BUVANAGIRI
DISTRICT, AT: BHONGIR
I.A.No. 231 OF 2023
IN
O.S.No. 08 OF 2018

Between:
Smt. Dhathrak Bharathamma & Another.
...Petitioners/Plaintiffs
And
Smt. Dhathrak Shoba & Others
...Respondent's /Defendants

To,
15. Katikareddy Sudhakar Reddy, S/o. Ram Subba Reddy, Aged about 47 years, Occ: Housewife, R/o. H.No. 1-64, C-I, Sujatha Deatherocu, Pulivendula.
.. Respondent No. 15

Please take notice that, my clients namely Smt. Dhathrak Bharathamma & Another had filed an Interlocutory Application under order IX Rule 9 R/w section 151 of C.P.C, praying the Hon'ble Court set aside the dismissal order dated. 04.04.2023 and now the said Application was posted on 04-08-2023 for your appearance and counter if any. Please appear in person or through your Advocate before the above-mentioned Hon'ble Court on 04-08-2023 at 10:30 A.M. failing which the matter would be decided based on its merits and in your absence.

(By order of the Hon'ble Court)
S.KESHAVA RAO,
Advocate
H.No. 6-R3-007, Plot No.1, Ground Floor, Maharaja Colony, Sikh Village, Secunderabad, Hyderabad - 500003.
# 9912113366.

WANTED

Diploma E.E.E : OC, SC (W), OC, BC-D for the Post of High skilled Contract Labour and ITI ELECTRICIAN : OC, BC-B(W), OC, OC(W) for the post of skilled contract labour and 10 th Pass OC, BC-D (W), OC(W) for the post un-skilled Contract Labour applications are received at S.N.CONSTRUCTIONS, NGO Colony, Kadapa. Last date for received apllications 6/8/2023

M/s. S.N. CONSTRUCTIONS
Mob: 99858 67887

# చింతకుంటలో గడప గడపకు

## ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



దువ్వూరు, జులై 20, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వారికి జరిగిన లబ్ధి గురించి తెలిపారు. ప్రతి కుటుంబానికి రూ.లక్ష వచ్చిందన్నారు. వచ్చిన డబ్బులు మీకు జమ అయ్యాయా లేదా అని తెలుసుకున్నారు. అనంతరం సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. చింతకుంట గ్రామంలో సుమారు రూ.5కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని ముస్లిం మైనార్టీ సోదరులకు షాధీ ఖానాకు చొరవ చూపుతున్నామన్నారు. చింతకుంట గ్రామానికి జలజీవనమైన చెరువును అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని ప్రస్తుతం మరమ్మతులు చేస్తున్నట్లు తెలిఏపారు. రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు పూర్తి చేశామన్నారు. చేసి అభివృద్ధి చూసి జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ రమాకుమారి, ఎంపీపీ జయచంద్రారెడ్డి, సర్పంచ్ వీరారెడ్డి, ఎంపీటీసీ ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి, వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధిక లోడుతో వెళ్తున్న లారీలపై చర్యలు తీసుకోండి

## - గోవిందంపల్లె రోడ్డుకు మరమ్మతులు చేయించండి



ఓబులవారిపల్లె, జులై 20, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లి మండలంలోని గోవిందంపల్లి పంచాయతీలో ఉన్న పోలవరం యజమానులకు సంబంధించి ముగ్గురాయి సరఫరా చేస్తున్న లారీలు ఓవర్ లోడుతో ప్రయాణించడం వల్ల గోవిందంపల్లి, శంకరాపురం, మంగళంపల్లి గ్రామాలకు వెళ్లే రహదారులు పూర్తిగా దెబ్బతిని దుమ్ము ధూళి అధికంగా రావడంతో పాదాచారులు ద్విచక్ర వాహనాదారులు, ఆటోవాలాలు, 'ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గురువారం డిప్యూటీ తహసీల్దార్ పీర్‌మున్నీకి సీపీఐ మండల కార్యదర్శి నాగమ్మ తదితరులు వినతిపత్రం అందించి సమస్యలను విన్నవించారు. చొరవ చూపి రోడ్డు మరమ్మతులు చేయించి ప్రజలకు అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు గోవిందంపల్లి ప్రజలు కోరుతున్నారు.

# సంక్షేమం, అభివృద్ధి వైసిపికే సాధ్యం

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, జూలై 20, ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో మును పెన్నడూ లేని విధంగా ప్రజా సంక్షేమం నియోజకవర్గ అభివృద్ధి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే సాధ్యమైందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పునరుద్ఘాటించారు. గురువారం రాష్ట్ర హోంశాఖ మాత్యులు తానేటి వనిత, జిల్లా మంత్రి, మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ల చేతుల మీదుగా ప్రొద్దుటూరులో పలు అభివృద్ధి కార్యక్ర మాలకు ఆయన శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ప్రొద్దుటూరు పట్టణంలో 150 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు విచ్చేసిన రాష్ట్ర మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైసిపి అధికారం చేపట్టి నాలుగేళ్ల కాలంలో సంక్షేమ పథకాల ద్వారా 2 వేల కోట్ల రూపాయలతో ప్రతి పేద కుటుంబానికి మేలు జరిగిందన్నారు. గత చంద్రబాబు పాలనలో మోస పూరితమైన వాగ్దానాలు చేసి అమలు చేయక మోసం చేసిన వైనాన్ని ఆయన గుర్తు చేశారు. డ్వాక్రా మహిళల రుణం మాఫీ చేస్తానని తాకట్టు పెట్టిన బంగారం విడిపిస్తానని ఇల్లు లేని నిరుపేదకు ఇంటి నిర్మాణం చేపడతానని రైతు రుణమాఫీ లాంటి ఎన్నో హామీలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిన వాగ్దానం మేరకు 98 శాతం హామీలను అమలు చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. అమ్మఒడి పేరుతో 15వేలు నగదు, జగనన్న విద్యా కానుక కిట్లు, జగనన్న వసతి దీవెన ద్వారా 20వేలు నగదును జమ చేశారన్నారు. నియోజకవర్గంలో 53000 మంది డ్వాక్రా మహిళలకు 160 కోట్ల రుణం మాఫీ వాగ్దానాన్ని నెరవేరుస్తూ ఇప్పటికే 140 కోట్లు జమ చేశారన్నారు. ఇలాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ద్వారా జగన్ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందన్నారు. 1000 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణం నూతన బస్టాండ్ నిర్మాణం రామేశ్వరం హై లెవెల్ వంతెన నిర్మాణం వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ మౌలిక వసతుల కల్పన ఆసుపత్రి అభివృద్ధి ఆర్ట్స్ కళాశాల అభివృద్ధి లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు అంతే కాకుండా మున్సిపల్ పరిధిలో ప్రతి వార్డులో 93 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు మురుగునీటి కాలువల నిర్మాణం ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించామన్నారు నిజంగా ప్రజలకు మేలు జరిగి ఉంటేనే తిరిగి వైసిపికి ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తానేటి వనిత ఆదిమూలపు సురేష్ ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ, పద్మశాలియ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ జింక విజయలక్ష్మి జడ్పీ వైస్ చైర్మన్, ప్రజాప్రతినిధులు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేతల ఆర్థికాభివృద్ధికి వైయస్ఆర్ నేతన్న నేస్తం

రాయచోటి జులై 20, ప్రభాతవార్త



చేనేతల ఆర్థికాభి వృద్ధికి వైయస్సార్ నేతన్న నేస్తం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోం దని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈనెల 21న తిరుపతి జిల్లా వెంకటగిరి నందు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా 2023 - 24 సంవత్సరానికి ఐదో విడతగా వైయస్సార్ నేతన్న నేస్తం పథకం ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. సదరు ఆవిష్కరణ కార్యక్రమాన్ని రాయ చోటి కలెక్టరేట్ నందలి వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా నందలి ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, చేనేత లబ్ధిదారులందరి సమక్షంలో వర్చువల్ విధానంలో వీక్షించడం జరుగుతుందన్నారు. చేనేత కార్మి కుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం 2019 నుండి అమలు చేస్తున్న ఈ వైయస్సార్ నేతన్న నేస్తం పథకం కింద సొంత మగ్గం కలిగి ఉండి, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న చేనేత కార్మికులు అర్హులన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఒక ఇంటిలో ఒక చేనేత కార్మికుడిని లబ్ధిదారుగా పరిగణించ బడునని... ఒక్కొక్క చేనేత కార్మికుడికి రూ.24 వేలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

# నగరవనం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్



రాయచోటి, జులై 20ప్రభాతవార్త:

రాయచోటి పట్టణ ప్రాంత ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని కలిగించేందుకు నిర్మించే నగరవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సంబంధిత అధికారులను సూచించారు. గురువారం గాలివీడు రోడ్డు, అబ్బవరం నందు నిర్మించే నగరవనాన్ని, కంచాలమ్మ గండినందు బోటింగ్, వాకింగ్ ట్రాక్ తదితర పనులను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పడిన తర్వాత రాయచోటి పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా గాలివీడు రోడ్డు, అబ్బవరం నందు దాదాపు 76 ఎకరాలలో నిర్మించే నగరవనాన్ని 3 కోట్ల రూపాయలతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి అప్రోచ్ రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ అధికారులకు సూచించారు. నగరవనం నందు ముఖ్యంగా చుట్టూ ఫెన్సింగ్, వాకింగ్ ట్రాక్, సైక్లింగ్ ట్రాక్, రా శివనము, నక్షత్ర వనము, చిల్డ్రన్స్ ప్లే గ్రౌండ్ ఈ పనులను వేగవంతం చేసపి వచ్చే నవంబర్ మాసం నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఫారెస్ట్రి, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ నాగమణీశ్వరి, తహశీల్దార్ ప్రేమంత్‌కుమార్, డివిజనల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రఘుశంకర్, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మాతమ్మ తల్లి జాతరకు విరాళం అందజేసిన మండిపల్లి మెమోరియల్ ట్రస్ట్

రాయచోటి, జులై 20ప్రభాతవార్త:



రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి మండలం రెడ్డివారిపల్లె పంచాయతీ దిగువ రాజుగారిపల్లి హరిజనవాడలో వెలిసిన శ్రీ మాతమ్మ జాతర నిర్వహణకు మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ అధినేత రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తన కోఆర్డినేటర్స్ సురేందర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, వేణులు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం జారత నిర్వహకులకు గురువారం అందజేశారు. పట్టణంలోని స్థానిక మండిపల్లి భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారుల పొట్ట గొడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

జమ్మలమడుగు, జులై 20, ప్రభాతవార్త:

చిరు వ్యాపారులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వ్యక్తిగత రుణాలు అందించి అర్హులైన ప్రతి ఒక్క వీధి వ్యాపారులకు జగనన్న తోడు ఇవ్వాలని సీపీఎం జమ్మలమడుగు కార్యదర్శి శివనారాయణ తెలిపారు. స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం కార్యదర్శి శివనారాయణ మాట్లాడుతూ పేదల ప్రభుత్వాలుగా చెప్పుకుంటున్న బీజేపీ, వైసీపీ ప్రభుత్వాలు చిరు వ్యాపారులను దెబ్బతీస్తున్నాయని బడా కంపెనీలకు రాయితీలు ఇస్తూ చిరు వ్యాపారులను నాశనం చేస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు కొండయ్య, శ్రీను, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కారుణ్య నియామకాల కొరకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్

రాయచోటి, జులై 20ప్రభాతవార్త:

సచివాలయాలలో కారుణ్య నియామకాల కొరకు శుక్రవారం ఉదయం 11 గంటలకి కలెక్టరేట్‌లోని స్పందన హాల్ నందు ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందని గ్రామ వార్డు సచివాలయాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలోని పలు గ్రామ వార్డు సచివాలయాలలో పనిచేస్తూ గొర్రెల ఉమా మహేష్, సి. హరిబాబు, నాగూర్ నజ్మా, ఎం. లలితా కుమారి, ఎం. నరేష్‌బాబు, బి. హరిప్రసాద్ నాయక్, జి. శివకుమార్, ఎం. సంతోష్‌నాయక్, గాయత్రి, షేక్ బాబ్జాన్‌లు చనిపోయారని వారి కుటుంబాలలో ఒకరికి వారి అర్హతల మేరకు కారుణ్య నియమకాలు చేపడుతున్నామన్నారు. వారు ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకురావాలని తెలిపారు.

# ప్రమాద రహిత ప్రయాణంతో అభివృద్ధి సాధ్యం

## – ఎంవిఐ,శేఖర్‌రావు



గోపవరం, జులై 20, ప్రభాతవార్త:

ప్రమాద రహిత ప్రయాణంతోనే ప్రతి కుటుం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని ఎంవిఐ వి,శేఖర్ రావు అన్నారు. మండలంలోని బద్వేలు నెల్లూరు ప్రధాన రహదారిలో గురువారం వాహణాల తనికీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వాహణాన్ని నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఒక వ్యక్తి చేసే పొరపాటు వల్ల ఎదుటి వాహణదారులు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇప్పటికే పలు రకాలైన అవగాహణా కార్యక్రమాలను నిర్వహించామన్నారు.ప్రదానంగా మద్యం సేవించిన వ్యక్తి ఎటువంటి పరిస్థితిలో వాహణాన్ని నడప కూడదన్నారు.ప్రతి ఒక్కరూ వారి కుటుంబాలను దృష్టిలో ఉంచుకోని, పరిమితి వేగంతోనే గమ్యం చేరుకోవాలని తెలిపారు.అదే విదంగా వాహణాన్ని నడిపే సమయంలో ఇతరత్ర ఎటువంటి ఆలోచనలనూ దరికి చేరనివ్వడం మంచిది కాదన్నారు.ప్రతి ఒక్కరూ నిభందనలను పాటించి జాగ్రత్తగా వాహణాన్ని నడిపి ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు.

# తెదేపాతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ..



కడప వైద్యవిభాగం, జులై 20, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ గెలుపుతోనే ఏపీ భవిష్యత్తుకు గ్యారెంటీ అని కడప నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు అన్నారు. ఈ సందర్భంగా అమీన్‌పీర్ దర్గా వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయాలని అప్పుడే భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం మాసపేట సర్కిల్ మీదుగా ఎన్టీఆర్, అంబేద్కర్, అప్సరా, అన్నమాచార్య విగ్రహం, దేవుని కడప వరకు బస్సు యాత్ర, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర నాయకులు, అనుబంధ సంఘాలు, అధ్యక్షులు, క్లస్టరు, వార్డు ఇన్‌ఛార్జిలు, నగర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, టీడీపీ శ్రేణులు, తెలుగు మహిళలు, పార్టీ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బుర్రి రెడ్డయ్య యాదవ్, మరియు బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోయిలకుంట్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

## - టిపిఎంవో డాక్టర్ లోకవర్ధన్



రాయచోటి, జులై 20ప్రభాతవార్త:

డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి (డిపిఎంవో) డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. గురువారం మధ్యాహ్నం డాక్టర్ లోక్‌వర్ధన్ రాయచోటి మున్సిపాలిటీ 21వ వార్డులోని కె. రామాపురంలోని డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లోకవర్ధన్ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓపి సంఖ్య పెంచాలని వార్డు వాలంటీర్లు, ఆశాకార్యకర్తలు ద్వారా వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందించు సేవలు గురించి ప్రతి ఇంటికి సమాచారం అందించాలని కోరారు. ప్రతి వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో 172 రకాల మందులు, 60 రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని వీటిల్లో బిపి, షుగర్, మలేరియా, డెంగీ, హెచ్.బి, హిమతాలజీ, సిరాలజీ, క్లినికల్ పాతాలజీ, థైరాయిడ్, లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు ఉన్నాయని తెలిపారు. అనంతరం రికార్డులు, ల్యాబ్, స్టోర్స్, లబ్రరి రూమ్, మైనర్ ఓటి గదులను పరిశీలించి సూచనలు చేశారు. ప్రతి పట్టణ ఆరోగ్య కేంద్రంనకు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసుకుని నెలవారీ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధికి రోగులకు కావలసిన సౌకర్యాలుపై తీర్మానాన్ని చేసి నిధులు ఖర్చులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న సురక్షలో 11రకాల ఉచిత సేవలు

## ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె, జులై 20 ప్రభాతవార్త :

జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా నియోజకవర్గ ప్రజలకు సచివాలయాల ద్వారా 11రకాల ఉచిత సేవలు అందిస్తు న్నట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. గురువారం బసినికొండలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటిలో ఇప్పటి వరకు జరిగిన జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా పట్టణ ప్రజలకు 12339 సర్వీసులను ఉచితంగా అందించడం జరిగిందన్నారు. రూరల్ మండలంలో కూడా సచివా లయాల ద్వారా 10వేలకు పైగా సర్టిఫికెట్లును ఉచితంగా అందించినట్లు తెలి పారు. పార్టీలకు అతీతంగా అర్హులుగా ఉన్నవారు ఎవరూ ధరఖాస్తులు చేసుకొన్న వారికి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇంటింటా సర్వే నిర్వహించి అర్హులను గుర్తించామన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ప్రతి ఇంటా ప్రభుత్వ పథకం అందేలా ముఖ్యమంత్రి జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ధనలక్ష్మి, ఎంపిపి రెడ్డెమ్మ వెలుగుచంద్రా, ఎండిఓ భాను ప్రసాద్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, ఆర్‌బికే ఛైర్మెన్ కత్తిరాజు, సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, వైసిపి నాయకులు వెలుగు చంద్రా, నాగరాజు, సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# మిషన్ ఇంద్ర దనుష్‌పై అవగాహన కార్యక్రమం



ఇంటింటి సర్వేలో డాక్టర్ సృజన

నందలూరు, జులై 20 ప్రభాతవార్త

మిషన్ ఇంద్ర దనుష్‌లో భాగంగా ఇంటింటి సర్వేలో పాల్గొని ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటివద్దకు వెళ్లి స్పెషల్ స్క్రీనింగ్ టాక్ ద్వారా ఇంట్లో డ్రాపౌ ట్(టీకాలు వేయని), తప్పిన టీకా కేసులను తెలుసుకుని ఇప్పుడు జరుగుతున్న ఐఎంఐ 5.0 డ్రైవ్‌లో కవర్ చేయాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో డాక్టర్ సృజన మాట్లాడుతూ గత 2 రోజులుగా 600 ఇళ్లని కవర్ చేసినట్లు అందులో 9 డ్రాపౌట్స్(టీకాలు వేయని) కేసులను గుర్తించబడిందని తెలిపారు. ఐఎంఐ 5.0 ఫస్ట్ డ్రైవ్‌లో కవర్ చేయిస్తామని తెలిపారు. ఇకపైనా వచ్చే కేసులు మొత్తం సర్వే అయ్యాక తెలుపుతామన్నారు. ఇంకా టీకాలు వేయని, కొత్త కేసులను గుర్తించాలని ఫీల్డ్ స్టాఫ్‌కి తెలిపారు.

# జీతాలు పెంచాలని విఆర్‌ఎల నిరసన



తహశిల్దారు కార్యాలయం వద్ద నిరసన చేస్తున్న విఆర్‌ఎల బృందం

రైల్వేకోడూరు రూరల్, జులై 20 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలో తహశిల్దారు కార్యాలయంలో పనిచేస్తున్న విఆర్‌ఎల బృందం జీతాలు పెంచాలని తహశిల్దారు కార్యాలయం వద్ద నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా విఆర్‌ఎల సంఘం నాయకులు సుబ్రమణ్యం, కుమార్, లక్ష్మీకర్, రామాంజనేయులు, రామాంజనమ్మ, శివయ్య, కనుపర్తి భాస్కరయ్య నిరసనను తెలియజేసి జీతాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అందరికి జీతాలు పెంచుతున్నారని తమకు కూడా న్యాయం చేసి జీతాలు పెంచి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# వైసీపీ నాయకుని దాతత్వం

పీలేరు, జూలై20 ప్రభాతవార్తః



విద్యార్థికి ఆర్థిక సాయం చేస్తున్న వైసీపీ నాయకులు సతీష్‌రెడ్డి

చీకటిపల్లె గ్రామ పంచాయతీ మల్లికార్జునరెడ్డి అనే పేద విద్యార్థి ఇంటర్ చదువుకోసం వైసీపీ సీనియర్ నాయకులు సతీష్‌రెడ్డి ఉదార స్వభావంతో విద్యార్థి చదువు కోసం రూ.5వేలు ఆర్థికసాయం చేసి తన దాతత్వాన్ని నిరూపించుకున్నాడు. విద్యార్థి తల్లి కి రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు.

# జగనన్న సురక్ష.. పేదలకు వరం



సర్టిఫికెట్ అందజేస్తున్న ఏపీఐఐసీ డైరెక్టరు చంద్ర ఓబుళరెడ్డి

వేంపల్లె, జూలై 20, ప్రభాతవార్త ః

జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుసంధానంగాచేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు ఒక వరం అని ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టరు, వేంపల్లె మండల కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలోని 6వ సచివాలయంలో పంచాయతీ ఈవో సుబ్బారెడ్డి అధ్యక్షతన సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు వారి సమస్యల పరిష్కారానికి సంబంధించిన ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజల సంసమానికి వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అన్నివిధాలా కృషి చేస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే సీఎం జగనన్న ప్రభుత్వ ఏకైక లక్ష్యంగా వారు పేర్కొన్నారు. ఎటువంటి సర్వీసు ఛార్జిలు లేకుండా ఉచితంగానే ప్రజలకు ఈ సేవలు అందించడం జరుగుతోందని, ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేవిపల్లె మండల తెదేపా క్లస్టర్, యూనిట్, బూతు కన్వీనర్ల ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న దశ్యం

పీలేరు, జూలై 20 ప్రభాతవార్త :

స్థానిక తెదేపా కార్యాలయంలో కేవిపల్లె మండల తెదేపా క్లస్టర్, యూనిట్, బూతు కన్వీనర్ల ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ నేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు బూత్‌లెవల్ అధికారులు ప్రతి బూత్‌కి వెళ్లి వెరిఫై చేసే కార్యక్రమానికి మన పార్టీ తరఫు నుంచి నియమించబడ్డ బూత్ లెవల్ ఆఫీసర్లు ప్రతి బూత్‌కు వెళ్లి వెరిఫై చేసే కార్యక్రమాన్ని మన పార్టీ తరఫు నుంచి నియమించబడ్డ బూత్‌లెవల్ ఆఫీసర్లుకు ఫార్ము సబ్మిట్ చేయాలని సూచించారు. ఈఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని అతి ముఖ్యమైన అంశంగా బావించి మండల స్థాయిలోని తెదేపా నాయకులు ఒక ఛాలెంజ్‌గా తీసుకుని తెదేపా సానుభూతి పరుల కొత్త ఓటర్లను నమోదుచేయించి ఓటర్‌వెరిఫికేషన్ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# సర్వరాయసాగర్ నీరు రైతుల కోసమా? భారతి సిమెంట్స్ కోసమా?



మాట్లాడుతున్న రాయలసీమ స్టీరింగ్ కమిటి అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

వేంపల్లె, జూలై 20, ప్రభాతవార్త ః

వీరపునాయునిపల్లె మండలంలో నిర్మించిన సర్వరాయసాగర్ నీరు రైతుల కోసమా? భారతి సిమెంట్స్ అవసరాల కోసమా? అని రాయలసీమ స్టీరింగ్ కమిటి అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. వేంపల్లెలోని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డిని కలిసేందుకు గురువారం ఆయన వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28న రాయలసీమ సమస్యలపై చలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. జంతర్‌మంతర్ వద్ద చేపడుతున్న ధర్నాకు ప్రజలు, రైతులు పెద్దసంఖ్యలో తరలిరావాలని తెలిపారు. రాయలసీమ బాగు కోసం కలిసి పోరాటం చేసేందుకు అన్ని పార్టీలను, ప్రతిపక్ష నాయకులను కలుస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఢిల్లీలో జరిగే ధర్నా కోసం ఏపీసీసీ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి మద్దుతు కోరేందుకు ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. చరిత్రలో నిలబడే విధంగా రాయలసీమ కోసం ధర్నా చేస్తామన్నారు. రాజకీయ నాయకుల మోసం చేతగాని తనం వల్ల రాయలసీమకు అన్యాయానికి గురవుతోందన్నారు. వర్షాలు కురిస్తే వజ్రాలు కనపడే రాయలసీమలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉండటంతో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు బతుకుదెరువు కోసం వలసలు పోతున్నారన్నారు. మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేయడం దుర్మార్గం అన్నారు.

# గానుగపెంట సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం



పోరుమామిళ్ళ రూరల్, జులై 20ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ మండలం గానుగపెంట సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పిఆర్అండ్ ఆర్డీ, ఎపి సి. వెంగల్‌రెడ్డి సింగిల్ విండో ప్రెసిడెంట్ సర్పంచ్ వీరభద్రుడు, సర్పంచ్ బాలయ్య జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు సి. బాష, ఎంపిటిసి కృష్ణారెడ్డి, , తహశీల్దార్ గంగయ్య, ఎంపిడివో, సచివాలయ సిబ్బ ంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ప్రకారం నవరత్నాల కార్యక్రమాన్ని స్థాపించి అందులో 42 రకాల సేవలను తీసుకురావడం జరిగిందన్నారు. ఇప్పుడు జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల సేవలను ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి పోయి సమస్యలను తెలుసుకొని ఒకవారం రోజుల్లోనే వారి సమస్యలను పరిష్కరించే విధంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చెప్పిన మాట ప్రకారం అన్ని పూర్తి చేశారని, వచ్చే 2024 ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రి చేసుకునే బాద్యత ప్రజలందరిపై ఉందన్నారు.